# పెన్షన్ దారుడు మరణిస్తే వెంటనే భార్యకు పెన్షన్



యాడికి, డిసెంబర్ 31(అనంత ప్రభ)
ఎన్టీఆర్ భరోసా పెన్షన్ దారుడు మరణిస్తే భార్యకు వెంటనే వితంతు పెన్షన్ మంజూరు చేయాలని కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని యాడికి మండల టిడిపి నాయకులు తెలిపారు. ఈ క్రమంలోనే యాడికి మండల కేంద్రంలోని కోన రోడ్డు దర్గా కట్ట వెనకాల నివాసముంటున్న కుమ్మరి వెంకట్రాముడు నవంబర్ 11వ తేదీన మరణించారు, కూటమి ప్రభుత్వం భర్త చనిపోతే వెంటనే భార్యకు పెన్షన్ ఇచ్చే ప్రకారంగా వెంకట్రాముడు భార్య అయిన సాలమ్మకు యాడికి తెలుగుదేశం నాయకులు గుండా నారాయణస్వామి, కూనా వెంకటస్వామి, సచివాలయము 5 డిజిటల్ అసిస్టెంట్ హరినాథ్ రెడ్డితో కలిసి పెన్షన్ అందజేశారు, ఈ సందర్భంగా సాలమ్మ తన భర్త పెన్షన్ మరుసటి నెల ఇచ్చినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మరియు యాడికి మండల టిడిపి నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వంకము నాగరాజు, దాసరి తిరుమలేష్, యాడికి మండల కిసాన్ మోర్చ అధ్యక్షుడు తిరంపురం జగదీష్ పాల్గొన్నారు

# పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ మల్లెల జగదీష్..



వజ్రకరూరు, డిసెంబర్ 31(అనంత ప్రభ)
వజ్రకరూరు మండలం చాబా ల గ్రామంలోఇటీవల కాలంలో భర్త చనిపోయిన దాసరి వరలక్ష్మి గారికి ప్రభుత్వం వారు స్పౌజ్ కేటగిరీ కింద పెన్షన్ మంజూరు చేయడం జరిగింది గ్రామ సర్పంచ్ మల్లెలు జగదీష్ గారి చేతుల మీదుగా పెన్షను పంపిణీ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు దాసరి రామకృష్ణ సచివాల సిబ్బంది ప్రమోదుపాల్గొన్నారు

# ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు అందరికీ మంచి జరగాలని అనంత ఆకాంక్ష



అనంతపురము, డిసెంబర్ 31(అనంత ప్రభ)
నూతన సంవత్సరం 2025 ప్రజలందరికీ ఆనందాల సంవత్సరం కావాలని వైఎస్ఆర్సీపీ అనంతపురము జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆకాంక్షించారు. ప్రజలకు న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. నూతన సంవత్సరంలో ప్రజలంతా సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్క కుటుంబంలో ప్రతి ఒక్కరికీ 2025లో దైవానుగ్రహం సంపూర్ణంగా లభించాలని అభిలషించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించినప్పుడే మెరుగైన సమాజం సాధ్యమవుతుందని, ఆ దిశగా అందరూ ముందుకు నడవాలని తెలిపారు. నూతన సంవత్సరంలో ప్రజలంతా శాంతి, శ్రేయస్సు, ఉల్లాసం, సంతోషాలతో విలసిల్లాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు. ఉజ్వల భవిష్యత్, కొత్త అవకాశాలను అన్వేషించడానికి, నూతన లక్ష్యాలను సాధించడానికి కొత్త సంవత్సరం ప్రేరణనిస్తుందని తెలిపారు.

# అసత్యాలు మాని హామీలు అమలు చేయాలి: మేయర్



అనంతపురం, డిసెంబర్ 31 (అనంత ప్రభ)
అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అసత్యాలు మాని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలుపై దృష్టి సారించాలని నగర మేయర్ మహమ్మద్ వసీం సూచించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ కూటమి నేతలు ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు పట్టించుకోలేదన్నారు. కూటమి నేతలు హామీలను అమలు చేయాలని ప్రశ్నిస్తే దాడులు, దౌర్జన్యాలు, కక్ష సాధింపులు చేస్తున్నారని విమర్శించారు.

# యాడికి మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన గొర్తి రుద్రమ నాయుడు



యాడికి, డిసెంబర్ 31 (అనంత ప్రభ)
యాడికి మండల ప్రజలకు, అధికారులకు, టిడిపి నాయకులకు, కార్యకర్తలకు టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రుద్రమ నాయుడు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో నూతన ఆలోచనలతో నూతన అవకాశాలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని, ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త వెలుగులు నింపాలని, దేశానికి వెన్నెముక రైతన్నలు కావున 2025 నూతన సంవత్సరంలో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండి రైతన్నలు ఆనందంగా ఉండాలని తెలిపారు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు

# సీసీ రోడ్డు పైన సీసీ రోడ్డు వేస్తాం పార్టీ ఆఫీసుల వద్ద అయినా సీసీ రోడ్డు వేస్తాం..



శింగనమల, డిసెంబర్ 31(అనంత ప్రభ)
శింగనమల మండల కేంద్రంలో సిసి రోడ్ల నిర్మాణంలో ఎన్నో లోపాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అయితే అధికారులు రోజు కూడా కల్లారా చూస్తూ పోతున్న చూడనట్లు వ్యవహరిస్తున్నారు. కొంతమంది అధికారులు దగ్గరుండి కొన్ని పార్టీ ఆఫీసుల వద్ద అంతకంటే ముఖ్యంగా ప్రధాన రోడ్డు అందులో మురుగు కాలువ కోసం విడిచిన స్థలంలోను సిసి రోడ్లమీద సిసి రోడ్లు మరుగు కాలువల మీద సిసి రోడ్లు వేస్తూ చోద్యం చూస్తున్నారు అయితే ప్రజల అవకావుతున్నారు. ఇదే గ్రామంలోనే సిసి రోడ్లు లేని రహదారులు ఎన్నో ఉన్నాయి. మరి వాటికి రోడ్లు వేయకుండా రోడ్డుపై రోడ్డు ఎందుకు వేస్తున్నారని కొంతమంది ఆలోచనలో పడ్డారు.ఇలా వేయమనీ ఎవరు ఆదేశించారో అని అందరు ఆలోచనలో పడ్డారు.వేసిన రోడ్లు కూడా సిమెంట్ కంకర ఇట్లే రాలిపోతుంది

# కొత్త పెన్షన్లను పంపిణీ చేసిన మండల తెదేపా నాయకులు జయప్రకాష్ గౌడ్‌రాజు



కూడేరు, డిసెంబర్ 31(అనంత ప్రభ)
కూడేరు మండలం స్థానిక మండల కేంద్రంలోని రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశాలతో మండల తెదేపా నాయకులు రామగౌని జయ ప్రకాష్ గౌడ్ లబ్ధిదారులకు నూతన పింఛన్లు పంపిణీ చేశారు. నూతన సంవత్సర సందర్భంగా మండల తెదేపా నాయకులు లబ్ధిదారులకు ఒకరోజు ముందుగానే ఇల్లు ఇల్లు తిరుగుతూ పెన్షన్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పెన్షన్ లబ్ధిదారులకు నూతన సంవత్సర సందర్భంగా ప్రజలందరి జీవితాలలో కొత్త వెలుగులో నింపాలని ఆకాంక్షిస్తూ పెన్షన్ లబ్ధిదారులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లలితమ్మ, సచివాలయ సిబ్బంది,మండల తెదేపా నాయకులు రామగౌని జయ ప్రకాష్ గౌడ్, బాటా వెంకటేశ్వర్లు, గొల్ల వెంకటేష్, కొత్తపల్లి బొమ్మయ్య, సమీరప్ప గారి నారాయణస్వామి, బ్రాందీ షాప్ బోయ ఆక్కులప్ప, గ్యాస్ శివా, చిన్న ఈశ్వరయ్య, రామాంజనేయులు, తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర రెడ్డి

- ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు మాజీ ఎమ్మెల్యే
- కొత్త వెలుగులతో సంతోషంగా ఉండాలని కోరుకున్న వై. విశ్వేశ్వర్ రెడ్డి
- ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అంతా క్షేమంగా ఉండాలని



కూడేరు, డిసెంబర్ 31 (అనంత ప్రభ)
ఉరవకొండ నియోజకవర్గం ప్రజలందరికీ మాజీ ఎమ్మెల్యే ,పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త వై. విశ్వేశ్వర్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ చేశారు. ఈ సందర్భంగా ఆయన నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో, సంతోషంగా గడపాలని ముఖ్యంగా రైతులకు సకాలంలో వర్షాలు పడి పంటలు సమృద్ధిగా పండి ఆనందంగా ఉండాలని వారికి ఆర్థికంగా కలిసి రావాలని ఆకాంక్షించారు. ఈ నూతన సంవత్సరం కూడా సంక్షేమ ఫలాలు అందరికీ చేరి పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలందరూ అభివృద్ధిలోకి రావాలని ఆయన కోరుతూ ప్రతి ఒక్కరికి 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పండుగ..



పామిడి, డిసెంబర్ 31 (అనంత ప్రభ)
రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నటువంటి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా పామిడి మండలం గజరాంపల్లి గ్రామం నందు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ముసలి రెడ్డి మరియు సచివాలయ సిబ్బంది, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు. గుంతకల్లు శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని అర్హులకు పామిడి ఎంపీడీవో మరియు సచివాలయ సిబ్బంది ద్వారా పెన్షన్ పంపిణీ చేయడం జరిగింది. ప్రతినెల ఒకటో తారీకు ఉదయం ఐదున్నర గంటలకే పంపిణీకి నిధులు సమకూర్చిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కి ప్రత్యేకంగా పెన్షన్ దారులు కృతజ్ఞతాభివందనాలు తెలియజేస్తున్నారు. గత ప్రభుత్వంలో రెండు మూడు తారీకులైన పెన్షన్లు పంపిణీ చేసేవారు కాదని, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయినప్పటికీ నూతన సంవత్సరం సందర్భంగా పెన్షన్ దారులు పండుగ చేసుకునేలా ముందస్తుగా డిసెంబర్ 31వ తారీఖునే పెన్షన్ పంపిణీ చేయడం సంతోషదాయకమైన విషయమని పెన్షన్ దారులు ఆనందాన్ని వ్యక్తపరచడం జరిగింది. అంతేకాకుండా డిసెంబర్ 31వ తారీకు పెన్షన్ తీసుకొని వారికి జనవరి 2 వ తారీకున పెన్షన్ తీసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ముసలి రెడ్డి, సచివాలయ సిబ్బంది మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది..

# ఉరవకొండ ఎస్ యఫ్ ఐ మండల నూతన కమిటీ ఏర్పాటు



శింగనమల, డిసెంబర్ 31(అనంత ప్రభ)
శింగనమల మండల కేంద్రంలో సిసి రోడ్ల నిర్మాణంలో ఎన్నో లోపాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అయితే అధికారులు రోజు కూడా కల్లారా చూస్తూ పోతున్న చూడనట్లు వ్యవహరిస్తున్నారు. కొంతమంది అధికారులు దగ్గరుండి కొన్ని పార్టీ ఆఫీసుల వద్ద అంతకంటే ముఖ్యంగా ప్రధాన రోడ్డు అందులో మురుగు కాలువ కోసం విడిచిన స్థలంలోను సిసి రోడ్లమీద సిసి రోడ్లు మరుగు కాలువల మీద సిసి రోడ్లు వేస్తూ చోద్యం చూస్తున్నారు అయితే ప్రజల అవకావుతున్నారు. ఇదే గ్రామంలోనే సిసి రోడ్లు లేని రహదారులు ఎన్నో ఉన్నాయి. మరి వాటికి రోడ్లు వేయకుండా రోడ్డుపై రోడ్డు ఎందుకు వేస్తున్నారని కొంతమంది ఆలోచనలో పడ్డారు.ఇలా వేయమనీ ఎవరు

# నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర రెడ్డి



కూడేరు, డిసెంబర్ 31(అనంత ప్రభ)
ఉరవకొండ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త సంవత్సరంలో మీ జీవితాలలో కొత్త వెలుగులో నింపాలని ప్రజలంతా సర్వ ఆరోగ్య ఐశ్వర్యాలతో అంత క్షేమంగా ఉండాలని మనసారా కోరుకుంటూ మీ మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర్ రెడ్డి

# ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన ఎండోమెంట్ అధికారి బి.బాబు



ఆత్మకూరు, డిసెంబర్ 31(అనంత ప్రభ)
ఆత్మకూరు మండలం స్థానిక మండల పరిధిలోని పంపనూరు గ్రామంలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ కార్యనిర్వహణ అధికారి అధికారి బి.బాబు ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆశీస్సులు ప్రజలందరి పైన ఉండాలని నూతన సంవత్సర సందర్భంగా మీ జీవితాలలో కొత్త వెలుగులు నింపాలని ప్రజలంతా సర్వారోగ్యాలతో అంత క్షేమంగా ఉండాలని స్వామివారి చల్లని చూపులు అందరు పైన ఉండాలని ఆలయ కార్య నిర్వహణ అధికారి బి.బాబు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని కోరుకున్నారు.

# జిల్లా ప్రజలకు 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు



శ్రీ సత్య సాయి జిల్లా, డిసెంబర్ 31 (అనంత ప్రభ)
శ్రీ సత్య సాయి జిల్లా ప్రజలకు, పోలీస్ కుటుంబాలు మరియు మీడియా మిత్రులు కు ,అన్ని వర్గాల ప్రజలకు జిల్లా ఎస్పీ శ్రీమతి వి.రత్న ఐపీఎస్ గారు 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త ఏడాదిలోకి అడుగుపెడుతున్న వేళ అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఎస్పీ గారు కోరారు. నూతన సంవత్సర వేడుకల్లో పోలీసుల నిబంధనలు తప్పక పాటించాలని సూచించారు.
మద్యం సేవించి ఎవ్వరు వాహనాలు నడపరాదు.
రాష్ డ్రైవింగ్ చేయరాదని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి ఎటువంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ గారు సూచించారు.....

# వైయస్సార్ ప్రమాద భీమా అందజేత



ఉరవకొండ , డిసెంబర్ 31 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లా ఉరవకొండ మండలం రాకెట్ల గ్రామంలో వైయస్సార్ ప్రమాద భీమా పంపిణీ చేశారు. కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. కడవలకుంట సుంకన్న భార్య వెంకటలక్ష్మి కు రాష్ట్ర ప్రభుత్వం తరపున వైయస్సార్ భీమా కింద 10 వేల రూపాయల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో పెన్నహోబిలం ఆలయ ఛైర్మన్ రాకెట్ల అశోక్ కుమార్, నాగరాజు, గ్రామ పంచాయతీ సెక్రటరీ నాగభూషణ, పావని రామాంజీనమ్మ తదితరులు పాల్గొన్నారు.